మోదీ ప్రభుత్వం పూర్తికాలం సాగదు

బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

ముంబై, జూలై 12: కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోదీ నేతృత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం అస్థిరమైనదని, ఐదేండ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయలేదని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్ర వారం జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తొలిసారిగా ఆమె ఇండియా కూట మిలో ప్రధాన నేతలైన ఉద్ధవ్ ఠాక్రే (శివసేన-యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్‌లను ముంబైలో కలిశారు. ఈ సంద ర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ దేశంలో జూలై 1 నుంచి మూడు కొత్త క్రిమి నల్ చట్టాలను అమలు చేయడాన్ని విమర్శిం చారు. అలాగే 1975-77 నాటి ఎమర్జెన్సీకి తాము మద్దతు ఇవ్వకపోయినప్పటికీ జూన్ 25న సంవిధాన్ హత్యా దివాస్‌గా నిర్వహిం చాలంటూ మోదీ ప్రభుత్వం ప్రకటించడాన్ని తప్పుబట్టారు. ఇండియా కూటమి ఈ ఎన్ని కల్లో అనుకున్న దానికన్నా మంచి ఫలితాలను సాధించిందని ఆమె ప్రశంసిస్తూ ఆట మొద లైందని, అది కొనసాగుతుందని వ్యాఖ్యానిం చారు. శివసేన పార్టీ పేరు, గుర్తును లాక్కో వడం అనైతికమని పేర్కొన్నారు.

అమెరికాలో మరో భారతీయ యువకుడు మృతి

హైకింగ్ చేస్తూ నీటిలో మునిగి దుర్మరణం

వాషింగ్టన్, జూలై 12: అమెరికాలో మరో భారత యువకుడు మరణించాడు. కాలిఫోర్ని యాలోని ప్రముఖ గ్లేసియర్ పార్కులో నీట మునిగి ఐటీ ఉద్యోగి మరణించిన ఘటన ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. కాలిఫోర్ని యాలో పనిచేస్తున్న 26 ఏండ్ల సిద్ధాంత్ విఠల్ పాటిల్ జూన్ 6న తన స్నేహితులతో కలిసి మోంటన్నా రాష్ట్రంలోని ఈ పార్కులో ప్రమా దానికి గురయ్యాడు. అవలాంచ్ లేక్ ట్రయ ల్‌లో కొండగట్టుపైన హైకింగ్ చేస్తుండగా, అతను పెద్ద రాయి నుంచి పక్కనే ఉన్న చిన్న హిమానీనదంలో పడిపోయాడు. అయితే రాయి నుంచి జారి పడ్డాడా, లేక బ్యాలెన్స్ తప్పి పడి పోయాడా అన్నది నిర్ధారణ కాలేదు. అతని మృతదేహం కోసం అధికారులు హెలికాప్టర్ల ద్వారా గాలింపు చేపట్టారు. అయితే నీటిలో దిగువకు కొట్టుకు వచ్చిన అతని వస్తువులు కొన్నింటిని స్వాధీనం చేసు కున్నారు. రాళ్లు, చెట్ల మధ్య అతని మృత దేహం ఇరుక్కుని ఉండవచ్చునని వారు అను మానం వ్యక్తం చేశారు.

భగవాన్ శ్రీకృష్ణుడిని పెళ్లాడిన యువతి

హల్ద్వానీ: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఉంటున్న హర్షిక (21) భగవాన్ శ్రీకృష్ణుడిని గురువారం సంప్రదాయబద్ధంగా వివాహం చేసుకున్నారు. విగ్రహ రూపంలోని శ్రీకృష్ణు నికి ఆమె పూల దండ వేశారు. అగ్ని సాక్షిగా వివాహం చేసుకున్నారు. బంధు, మిత్రులు తరలివచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పసందైన విందు కూడా ఇచ్చారు. వివాహ కార్యక్రమం పూర్తయిన తర్వాత హర్షికను కారులో బంధువుల ఇంటికి తీసుకెళ్లారు. శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఆమె చేతితో పట్టుకుని వెళ్లారు. ఆమె బాల్యం నుంచి శ్రీకృష్ణుడి భక్తు రాలు. ఆమె నడుము పక్షవాతంతో బాధప డుతున్నారు. ఆరేళ్ల వయసు నుంచి ఆమె కర్వా చౌత్ సమయంలో ఉపవాస దీక్ష చేస్తు న్నారు. ఆమె తండ్రి పూర్ణ చంద్ర పంత్ మాట్లాడుతూ, ఇక శ్రీకృష్ణుడు తమ అల్లు డని, తమ ఇంట్లోనే ఉంటాడని చెప్పారు.

రాజస్థాన్‌లో ఫేక్ డిగ్రీ స్కామ్

- **43 వేల ఫేక్ డిగ్రీలు జారీ చేసినట్టు ప్రైవేటు యూనివర్సిటీపై ఆరోపణలు**
- **ఆ ఫేక్ డిగ్రీలతోనే ఉద్యోగాలు పొందిన కొంత మంది అభ్యర్థులు**
- **3 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల నియామక ప్రక్రియపై దర్యాప్తు**



జైపూర్, జూలై 12: రాజస్థాన్‌లో గుర్తింపు లేని ఓ ప్రైవేటు యూనివర్సిటీ 43 వేలకు పైగా ఫేక్ డిగ్రీ సర్టిఫికెట్లు జారీచేసిందనే అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై రాజస్థాన్ పోలీసు శాఖకు చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూపు(ఎస్‌వోజీ) దర్యాప్తు ప్రారంభించింది. చురు పట్టణంలోని ఓంప్ర కాశ్ జోగేందర్ సింగ్(ఓపీజేఎస్) యూనివ ర్సిటీ 2013 నుంచి 43,409 మేర డిగ్రీ ఫేక్ సర్టిఫికెట్లు జారీచేస్తున్నట్టు ఆరోపణలు వస్తు న్నాయి. 2022 పిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్(పీటీఐ) పరీక్ష కోసం 1,300 మంది అభ్య ర్థులు ఈ యూనివర్సిటీ మంజూరు చేసిన సర్టిఫికెట్లను సమర్పించిన నేపథ్యంలో అక్ర మాల వ్యవహారం తెరపైకి వచ్చింది.

3 లక్షల మంది సర్టిఫికెట్లపై దర్యాప్తు

ఫేక్ డిగ్రీల స్కామ్ నేపథ్యంలో గత ఐదేం డ్లలో ఉద్యోగాలు పొందిన 3 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల నియామక ప్రక్రియపై దర్యాప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది.

‘అరుదైన కేసుల్లో తప్ప బెయిల్‌పై స్టే ఇవ్వరాదు’

న్యూఢిల్లీ: నింది తునికి మంజూరైన బెయిలును యాంత్రి కంగా నిలిపివేయవ ద్దని న్యాయస్థానా లకు సుప్రీంకోర్టు చెప్పింది. అత్యంత అరుదైన కేసుల్లో మినహా, ఎటువంటి కారణం లేకుండా బెయిలును నిలిపివేయరాదని స్పష్టం చేసింది. నిందితుని స్వేచ్ఛను కోర్టులు యథాలాపంగా కట్టడి చేయకూడదని వివ రించింది. ఉగ్రవాద కేసుల్లో ప్రమేయం ఉండటం, బెయిల్ ఆర్డర్ సహేతుకంగా లేక పోవడం, చట్ట విరుద్ధంగా ఉండటం వంటి అరుదైన సందర్భాల్లో మాత్రమే బెయిల్ ఆర్డర్‌పై స్టే విధించాలని తెలిపింది. స్వేచ్ఛను కట్టడి చేస్తే, రాజ్యాంగంలోని అధికరణ 21 ఎక్కడికి పోతుందని ప్రశ్నించింది.

ఆధార్ చూపితేనే కంగన దర్శనం!



న్యూఢిల్లీ, జూలై 12: బాలీవుడ్ నటి, ఇటీవల హిమాచల్ ప్రదేశ్ నుంచి బీజేపీ తరఫున ఎంపీగా ఎన్నికైన కంగనా రనౌత్ తనను కలుసుకోవాలను కునే సందర్శకులు, నియోజక వర్గ ప్రజలకు కొత్త ఆంక్షలు విధించారు. తనను కలవడానికి వచ్చే వారు తమతో పాటు ఆధార్ కార్డు తప్ప నిసరిగా తీసుకురావాలని, తనను ఎందుకు కలవాలనుకుంటున్నారో ఒక పేపర్‌పై రాసి ఇవ్వాలని పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడగా, కంగన మాత్రం తన చర్యలను సమర్థించుకున్నారు. హిమాచల్‌కు నిత్యం వేలాది మంది టూరిస్టులు వస్తుంటా రని, వారిలో చాలామంది కేవలం తనను చూడాలనుకుం టారని, అందువల్ల తనను కల వడానికి వచ్చిన వారిలో మండీ నియోజకవర్గానికి చెందినవారెవరో తెలుసుకోవ డానికే తాను ఆధార్‌తో పాటు, ఇతర వివరాలు అడుగుతున్నా నని చెప్పారు. కంగనా ఆంక్షలను రాష్ట్ర మంత్రి, ఇటీవల ఆమెపై పోటీ చేసి ఓడిపో యిన కాంగ్రెస్ నేత విక్రమాదిత్య సింగ్ తీవ్రంగా విమర్శించారు. తన దగ్గరకు రావా లనుకుంటున్న ప్రజలకు ఎలాంటి ఆంక్షలు లేవని, నేరుగా వచ్చి తనను కలవవచ్చని ఆయన తెలిపారు.

బైడెన్ మళ్లీ తడబాటు

- **పుతిన్‌ను ఉక్రెయిన్ అధ్యక్షుడిగా, ట్రంప్‌ను యూఎస్ ఉపాధ్యక్షుడిగా సంబోధన**

వాషింగ్టన్, జూలై 12: అమెరికా అధ్యక్షుడు బైడెన్ (81) మాటల తడబాటు కొనసాగు తూనే ఉంది! తాజాగా గురు వారం నాటో కూటమి సమావే శంలో ఆయన తన పక్కనే ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ‘ప్రెసిడెంట్ పుతిన్’గా సంబోధిం చారు. జెలెన్‌స్కీని మాట్లాడమని కోరు తూ.. ‘తన పట్టుదలతో ఎంతో ధైర్యం కలిగిన ఉక్రె యిన్ అధ్యక్షుడికి మైక్ అందిస్తున్నాను. దయ చేసి ప్రెసిడెంట్ పుతిన్‌కు స్వాగతం పలకండి’ అని అన్నారు. అయితే వెంటనే తన తప్పు తెలుసుకొని దాన్ని సరిదిద్దుకోవ డానికి జెలెన్‌స్కీ ప్రెసిడెంట్ పుతిన్‌ను ఓడించబోతున్నారని తెలిపారు. తర్వాత జ రిగిన మీడియా సమావేశంలో బైడెన్ మళ్లీ తడబడ్డారు. ‘చూడండి.. ఆమెకు అధ్యక్షురాల య్యే అర్హత లేదని నేను అనుకొని ఉంటే ఉపాధ్యక్షుడు ట్రంప్‌ను ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసి ఉండను’ అని అన్నారు. బైడెన్ మాటలతో అక్కడున్న డెమొ క్రటిక్ పార్టీ అగ్రనేతలు ఆంటోనీ బ్లింకెన్, లాయిడ్ ఆస్టిన్ తెల్లబోయారు. ఎన్నికల వేళ వృద్ధాప్యంతో బైడెన్ తడబడుతుండటం డెమొక్రాట్లకు ఇబ్బందికరంగా మారింది.

రజిస్ట్రీ సं. डी.एल.- 33004/99 రిజిస్టర్డ్ నం. డి.ఎల్ -33004/99

भारत का राजपत्र

భారత రాజపత్రం

सी.जी.-डी.एल.-अ.-07032024-252640

సిజి-డిఎల్-ఇ-07032024-252640

असाधारण

విశేష పత్రం

भाग II—खण्ड 3—उप-खण्ड (ii)

పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)

प्राधिकार से प्रकाशित

అధికారిక ప్రకటన

सं. 983] नई दिल्ली, मंगलवार, मार्च 5, 2024/फाल्गुन 15, 1945

నం. 983) న్యూ ఢిల్లీ, మంగళవారం, మార్చి 05, 2024/ఫాల్గుణ 15, 1945

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

ప్రకటన

న్యూ ఢిల్లీ, 05 మార్చి, 2024

S.O. 1028 (E)-జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును)లోని సెక్షన్ 3A లోని సబ్ సెక్షన్ (1) క్రింద జారీ చేసిన భారత రాజ పత్రం, విశేష పత్రం, పార్ట్-II, సెక్షన్-3, సబ్ సెక్షన్ (ii)లో ప్రచురించబడిన రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం **S.O. 1246 తేది: 14-03-2023** యొక్క ప్రకటన ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలోని కి.మీ. 29.1 నుండి కి.మీ. 55 (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల సెక్షన్) వరకు భూమి విస్తరణలో NH 63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ఫోర్-లేనింగ్ మొదలగునవి), నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కోసం సదరు ప్రకటనకు అనుబంధ షెడ్యూల్‌లో నిర్దేశిత భూమి సేకరణకు వారి ఉద్దేశం ప్రకటించినది.

సదరు నోటిఫికేషన్ ప్రధానాంశం సదరు చట్టంలోని సెక్షన్ 3A లోని సబ్-సెక్షన్ (3) క్రింద తేది: 26 మార్చి, 2023న ''నమస్తే తెలంగాణ'' తెలుగు దినపత్రిక మరియు ''ది హిందు'' ఇంగ్లీష్ దినపత్రికలలో ప్రచురించబడినది.

సెక్షన్ 3-సి క్రింద దాఖలైన అభ్యంతరాలను సమర్ధ ప్రాధికారి స్వీకరించారు మరియు వాటిని తగు విధంగా పరిశీలించి, పరిష్కరించారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3D లో సబ్-సెక్షన్ (1)ను అనుసరించి సమర్ధ ప్రాధికారి వారి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి దాఖలు చేశారు.

అందువలన, ఇప్పుడు సమర్ధ ప్రాధికారి యొక్క సదరు నివేదిక అందిన తరువాత సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్ సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ పైన తెలిపిన ఉద్దేశ్యం కొరకు సదరు షెడ్యూల్‌లో తెలిపిన భూమిని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటిస్తుంది.

సదరు ప్రకటన సదరు చట్టంలోని సెక్షన్ 3D క్రింద అవసరమైన విధంగా భారత రాజపత్రం, విశేషపత్రం, పార్ట్ II, నెం. 983 న్యూ ఢిల్లీ, మంగళవారం, మార్చి 05, 2024లో ప్రచురించబడింది.

తదుపరిగా, సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్-సెక్షన్ (2)ను అనుసరించి అధికారిక రాజ పత్రంలో ఈ నోటిఫికేషన్ ప్రచురణపై సదరు షెడ్యూల్లో పేర్కొనబడిన సదరు భూమి తాకట్టు రుణ భారాలు ఏవీ లేకుండా ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటన ఇస్తోంది.

అందువలన, ఇప్పుడు సెక్షన్ 3Gలోని సబ్-సెక్షన్ (3)ను పాటిస్తూ సమర్ధ ప్రాధికారి అనగా భూ సేకరణ కొరకు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కమ్ సమర్ధ ప్రాధికారి, ఆర్మూర్ జిల్లా, నిజామాబాద్ వారి కార్యాలయములో ఈ బహిరంగ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 29-07-2024న సా. 5.00 గం. నాటికి 15 రోజుల కాల వ్యవధిలోగా దిగువ ఇందులో ఇవ్వబడిన షెడ్యూల్‌లో తెలిపిన భూమికి సంబంధించి ఈ ప్రొసీడింగ్స్ క్రింద సేకరించబడే భూమి యజమానులు లేదా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరిని వారి క్లైమ్‌లను దాఖలు చేయుటకు సమర్ధ ప్రాధికారి ఇందుమూలముగా ఆహ్వానిస్తున్నారు.

సదరు భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరూ సదరు భూములలో వారి సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ దిగువ పట్టికలో తెలిపిన తేదీన భూ సేకరణ కొరకు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కమ్ సమర్ధ ప్రాధికారి (CALA) NHAI, (NH 63) ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా సమక్షంలో వారి భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు మరియు జిరాక్స్ కాపీలతో స్వయంగా లేదా ఏజెంట్ లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా హాజరు కావలసిందిగా సూచించబడుచున్నారు.

తెలంగాణ జిల్లా: నిజామాబాద్

క్ర. సం.	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ ప్రదేశం	విచారణ తేది & సమయం
1	ఆర్మూర్	పెర్కిట్	తహసీల్ ఆఫీస్ ఆర్మూర్	01.08.2024న ఉ.10.00 గం.
2		కొత్త ఆర్మూర్		
3		చేపూర్		
4	వెల్పూర్	లక్కోర	తహసీల్ ఆఫీస్ వెల్పూర్	02.08.2024న ఉ.10.00 గం.
5		పడ్గల్		
6	మోర్తాడ్	కుక్కునూర్	తహసీల్ ఆఫీస్ మోర్తాడ్	30.07.2024న ఉ.10.00 గం.
7		దొన్కల్		
8		మోర్తాడ్		
9	కమ్మరపల్లి	కమ్మరపల్లి	తహసీల్ ఆఫీస్ కమ్మరపల్లి	31.07.2024న ఉ.10.00 గం.

దిగువ ఇవ్వబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న భూములలో ప్రయోజనం గల వ్యక్తులందరూ (భూముల యజమానులు మరియు ప్రయోజనం గల ఇతర వ్యక్తులు) సదరు భూమిలో (వారి వాటా, భూమి ఏరియా, దానికి అనుసంధానం చేసిన ఇతర ఆస్తులు ఉదా: కట్టడాలు/చెట్లు మొదలైనవి) మరియు సంబంధిత రికార్డులతో సహా సదరు భూములలో సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ వారి క్లైమ్‌లను దాఖలు చేయాల్సిందిగా ఇందుమూలముగా సూచించబడుచున్నారు. సదరు భూమి యజమానులు లేదా ప్రయోజనం గల వ్యక్తులు వారి పరిహారం మొత్తం జమ చేసేందుకు వారి బ్యాంక్ ఖాతాల వివరాలను తెలియజేయవలెను. సదరు క్లైమ్‌లను దిగువ సూచనాత్మక ఫార్మేట్‌లో దాఖలు చేయవలెను.

గ్రామం / పట్టణం పేరు	భూ యజమానులు /ప్రయోజనం గల వ్యక్తి పేరు	ఫీల్డ్ సర్వే నం.	అతని వాటాలో భూమి విస్తీర్ణం	భూమిపై ఉన్న ఏవైనా కట్టడాలు/ చెట్లు/గొట్టపు బావి	పాన్ నంబర్	అతను/ఆమె నిర్వహిస్తున్న ఖాతా ఉన్న బ్యాంక్ మరియు శాఖ పేరు	బ్యాంక్ ఖాతా నెం., బ్యాంక్ శాఖ యొక్క IFSC కోడ్ వివరాలు

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో కి.మీ. 29.1 నుండి కి.మీ. 55 వరకు (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల సెక్షన్) భూమి విస్తరణలో NH 63 పరిధిలోకి వచ్చే కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించే భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

జిల్లా: నిజామాబాద్ [F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3D]

ప్రచురణ తేది: 05-03-2024 అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

https://egazette.gov.in/
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showFileDf.cshtml?notification_id=53884&file_id=25395

రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,
మరియు సమర్ధ ప్రాధికారి భూ సేకరణ, (CALA), NHAI, ఆర్మూర్ (ఎన్‌హెచ్-63)

రజిస్ట్రీ సं. डी.एल.- 33004/99 రిజిస్టర్ నం. డి.ఎల్ -33004/99

भारत का राजपत्र

భారత రాజపత్రం

सी.जी.-डी.एल.-अ.-07032024-252640

సిజి-డిఎల్-ఇ-07032024-252640

असाधारण

విశేష పత్రం

भाग II—खण्ड 3—उप-खण्ड (ii)

పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)

प्राधिकार से प्रकाशित

అధికారిక ప్రకటన

सं. 1592] नई दिल्ली, बुधवार, अप्रैल 10, 2024/चैत्र 21, 1946

నం. 1592) న్యూ ఢిల్లీ, బుధవారం, ఏప్రిల్ 10, 2024/చైత్ర 21, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

ప్రకటన

న్యూ ఢిల్లీ, 10 ఏప్రిల్, 2024

S.O. 1677 (E) జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును)లోని సెక్షన్ 3A లోని సబ్ సెక్షన్ (1) క్రింద జారీ చేసిన భారత రాజ పత్రం, విశేష పత్రం పార్ట్-II సెక్షన్-3 సబ్ సెక్షన్ (II)లో ప్రచురించబడిన రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం **S.O. 699 (E) తేది 14-02-2024** యొక్క ప్రకటన ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా లోని (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల సెక్షన్) కి.మీ. 29.1 నుండి కి.మీ. 55 వరకు భూమి విస్తరణలో NH 63 బిల్డింగ్ (వెడల్పు చేయుట/ఫోర్-లేనింగ్ మొదలగునవి) నిర్వహణ మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కోసం సదరు ప్రకటనకు అనుబంధ షెడ్యూల్‌లో నిర్దేశిత భూమి సేకరణకు వారి ఉద్దేశం ప్రకటించినది.

సదరు నోటిఫికేషన్ ప్రధానాంశం సదరు చట్టంలోని సెక్షన్ 3A లోని సబ్-సెక్షన్ (3) క్రింద 20 ఫిబ్రవరి 2024న నమస్తే తెలంగాణ మరియు ది హిందు (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించబడినది.

సెక్షన్ 3-సి క్రింద దాఖలైన అభ్యంతరాలను సమర్ధ ప్రాధికారి స్వీకరించారు మరియు తగు విధంగా పరిశీలించి పరిష్కరించారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3D లో సబ్-సెక్షన్ (1)ను అనుసరించి సమర్ధ ప్రాధికారి వారి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి దాఖలు చేశారు.

అందువలన ఇప్పుడు సమర్ధ ప్రాధికారి యొక్క సదరు నివేదిక అందిన తరువాత సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్‌సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ పైన తెలిపిన ఉద్దేశ్యం కొరకు సదరు షెడ్యూల్‌లో తెలిపిన భూమిని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం ఇందు మూలముగా ప్రకటిస్తుంది.

సదరు డిక్లరేషన్ సదరు చట్టంలోని సెక్షన్ 3డి క్రింద అవసరమైన విధంగా భారత రాజపత్రం, విశేషపత్రం, పార్ట్ II, నెం. 1592 న్యూ ఢిల్లీ, బుధవారం, ఏప్రిల్ 10, 2024లో ప్రచురించబడింది.

తదుపరిగా సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్-సెక్షన్ (2)ను అనుసరించి అధికార రాజ పత్రంలో ఈ నోటిఫికేషన్ ప్రచురణపై కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటన ఇస్తోంది. సదరు షెడ్యూల్లో పేర్కొనబడిన సదరు భూమి ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించి ఉంటుంది. ఏ తాకట్టు రుణ భారాలు లేకుండా ఉంటుంది.

అందువలన ఇప్పుడు సెక్షన్ 3Gలోని సబ్-సెక్షన్ (3)ను పాటిస్తూ సమర్ధ ప్రాధికారి అనగా భూ సేకరణ కొరకు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కమ్ సమర్ధ ప్రాధికారి, ఆర్మూర్ జిల్లా, నిజామాబాద్ వారి కార్యాలయములో ఈ బహిరంగ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 29-07-2024న సా 5.00 గం. నాటికి 15 రోజుల కాల వ్యవధిలోగా దిగువ ఇందులో ఇవ్వబడిన షెడ్యూల్‌లో తెలిపిన భూమికి సంభందించి ఈ ప్రొసీడింగ్స్ క్రింద సేకరించబడే భూమి యజమానులు లేదా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరిని వారి క్లైంలను దాఖలు చేయుటకు సమర్ధ ప్రాధికారి ఇందుమూలముగా ఆహ్వానిస్తున్నారు.

సదరు భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరూ సదరు భూములలో వారి సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ దిగువ పట్టికలో తెలిపిన తేదీన భూ సేకరణ కొరకు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కమ్ సమర్ధ ప్రాధికారి (CALA) NHAI, (NH 63) ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా సమక్షంలో వారి భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు మరియు జిరాక్స్ కాపీలతో స్వయంగా లేదా ఏజెంట్ లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా హాజరు కావలసిందిగా సూచించబడుచున్నారు.

తెలంగాణ జిల్లా: నిజామాబాద్

క్ర. సం.	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ ప్రదేశం	విచారణ తేది & సమయం
1	మోర్తాడ్	మోర్తాడ్	తహసీల్ ఆఫీస్ మోర్తాడ్	30.07.2024న ఉ.10.00గం.
2	కమ్మరపల్లి	కమ్మరపల్లి	తహసీల్ ఆఫీస్ కమ్మరపల్లి	31.07.2024న ఉ.10.00గం.

దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న భూములలో ప్రయోజనం గల వ్యక్తులందరూ (భూముల యజమానులు మరియు ప్రయోజనం గల ఇతర వ్యక్తులు) సదరు భూమిలో (వారి వాటా, భూమి ఏరియా దానికి అనుసంధానం చేసిన ఇతర ఆస్తులు ఉదా: కట్టడాలు/చెట్లు మొదలైనవి) మరియు సంబంధిత రికార్డులతో సహా సదరు భూములలో సంబందిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ వారి క్లైమ్‌లను దాఖలు చేయాల్సిందిగా ఇందుమూలముగా సూచించ బడుచున్నారు. సదరు భూమి యజమానులు లేదా ప్రయోజనం గల వ్యక్తులు వారి పరిహారం మొత్తం జమ చేసేందుకు వారి బ్యాంక్ అకౌంట్ల వివరాలను తెలియజేయవలెను. సదరు క్లైమ్ లను దిగువ సూచనాత్మక ఫార్మేట్‌లో దాఖలు చేయవలెను.

గ్రామం / పట్టణం పేరు	భూ యజమానులు ప్రయోజనం గల వ్యక్తి పేరు	ఫీల్డ్ సర్వే నం.	అతని/ ఆమె వాటాలో భూమి విస్తీర్ణం	ఏవైనా కట్టడాలు/ చెట్లు/గొట్టపు బావి భూమిపై ఉన్నవి	పాన్ నంబర్	అతను/ఆమె నిర్వహిస్తున్న ఖాతా ఉన్న బ్యాంక్ మరియు శాఖ పేరు	బ్యాంక్ ఖాతా నెం. బ్యాంక్ శాఖ మరియు IFSC కోడ్ వివరాలు

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో కి.మీ. 29.1 నుండి కి.మీ. 55 వరకు (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల సెక్షన్) భూమి విస్తరణలో NH 63 పరిధిలోకి వచ్చే కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించే భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

జిల్లా: నిజామాబాద్ [F. No. NHAI/PIU/MNCL/AJM/2024/3a-02/3D2]

ప్రచురణ తేది: 10-04-2024 అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

https://egazette.gov.in/
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showFileDf.cshtml?notification_id=54502&file_id=26843

రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,
మరియు సమర్ధ ప్రాధికారి భూ సేకరణ, (CALA), NHAI, ఆర్మూర్ (ఎన్‌హెచ్-63)

रजिस्ट्री सं. डी.एल.- 33004/99 రిజిస్టర్డ్ నం. డి.ఎల్ -33004/99

भारत का राजपत्र

భారత రాజపత్రం

सी.जी.-डी.एल.-अ.-07032024-252640

సిజి-డిఎల్-ఇ 07032024-252640

असाधारण

విశేష పత్రం

भाग II—खण्ड 3—उप-खण्ड (ii)

పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)

प्राधिकार से प्रकाशित

అధికారిక ప్రకటన

सं. सं. 1591] नई दिल्ली, cq/kवार, अप्रैल 10, 2024/चैत्र 21, 1946

నం. 1591) న్యూ ఢిల్లీ, బుధవారం, ఏప్రిల్ 10, 2024/చైత్ర 21, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

ప్రకటన

న్యూ ఢిల్లీ, 10 ఏప్రిల్, 2024

S.O. 1676 (E)-జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును)లోని సెక్షన్ 3A లోని సబ్ సెక్షన్ (1) క్రింద జారీ చేసిన భారత రాజ పత్రం, విశేష పత్రం, పార్ట్-II, సెక్షన్-3, సబ్ సెక్షన్ (ii)లో ప్రచురించబడిన రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం **S.O. 699 తేది: 14-02-2024** యొక్క ప్రకటన ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలోని కి.మీ. 29.1 నుండి కి.మీ. 55 (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల సెక్షన్) వరకు భూమి విస్తరణలో NH 63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ఫోర్-లేనింగ్ మొదలగునవి), నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కోసం సదరు ప్రకటనకు అనుబంధ షెడ్యూల్‌లో నిర్దేశిత భూమి సేకరణకు వారి ఉద్దేశం ప్రకటించినది.

సదరు నోటిఫికేషన్ ప్రధానాంశం సదరు చట్టంలోని సెక్షన్ 3A లోని సబ్-సెక్షన్ (3) క్రింద తేది: 20 ఫిబ్రవరి, 2024న ''నమస్తే తెలంగాణ'' తెలుగు దినపత్రిక మరియు ''ది హిందు'' ఇంగ్లీష్ దినపత్రికలలో ప్రచురించబడినది.

సెక్షన్ 3-సి క్రింద దాఖలైన అభ్యంతరాలను సమర్ధ ప్రాధికారి స్వీకరించారు మరియు వాటిని తగు విధంగా పరిశీలించి, పరిష్కరించారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3D లో సబ్-సెక్షన్ (1)ను అనుసరించి సమర్ధ ప్రాధికారి వారి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి దాఖలు చేశారు.

అందువలన, ఇప్పుడు సమర్ధ ప్రాధికారి యొక్క సదరు నివేదిక అందిన తరువాత సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్ సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ పైన తెలిపిన ఉద్దేశ్యం కొరకు సదరు షెడ్యూల్‌లో తెలిపిన భూమిని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటిస్తుంది.

సదరు ప్రకటన సదరు చట్టంలోని సెక్షన్ 3D క్రింద అవసరమైన విధంగా భారత రాజపత్రం, విశేషపత్రం, పార్ట్ II, నెం. 1591 న్యూ ఢిల్లీ, బుధవారం, ఏప్రిల్ 10, 2024లో ప్రచురించబడింది.

తదుపరిగా, సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్-సెక్షన్ (2)ను అనుసరించి అధికారిక రాజ పత్రంలో ఈ నోటిఫికేషన్ ప్రచురణపై సదరు షెడ్యూల్లో పేర్కొనబడిన సదరు భూమి తాకట్టు రుణ భారాలు ఏవీ లేకుండా ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటన ఇస్తోంది.

అందువలన, ఇప్పుడు సెక్షన్ 3Gలోని సబ్-సెక్షన్ (3)ను పాటిస్తూ సమర్ధ ప్రాధికారి అనగా భూ సేకరణ కొరకు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కమ్ సమర్ధ ప్రాధికారి, ఆర్మూర్ జిల్లా, నిజామాబాద్ వారి కార్యాలయములో ఈ బహిరంగ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 29-07-2024న సా.5.00 గం. నాటికి 15 రోజుల కాల వ్యవధిలోగా దిగువ ఇందులో ఇవ్వబడిన షెడ్యూల్‌లో తెలిపిన భూమికి సంబంధించి ఈ ప్రొసీడింగ్స్ క్రింద సేకరించబడే భూమి యజమానులు లేదా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరిని వారి క్లైమ్‌లను దాఖలు చేయుటకు సమర్ధ ప్రాధికారి ఇందుమూలముగా ఆహ్వానిస్తున్నారు.

సదరు భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరూ సదరు భూములలో వారి సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ దిగువ పట్టికలో తెలిపిన తేదీన భూ సేకరణ కొరకు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కమ్ సమర్ధ ప్రాధికారి (CALA) NHAI, (NH 63) ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా సమక్షంలో వారి భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు మరియు జిరాక్స్ కాపీలతో స్వయంగా లేదా ఏజెంట్ లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా హాజరు కావలసిందిగా సూచించబడుచున్నారు.

తెలంగాణ జిల్లా: నిజామాబాద్

క్ర. సం.	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ ప్రదేశం	విచారణ తేది & సమయం
1	కమ్మరపల్లి	కమ్మరపల్లి	తహసీల్ ఆఫీస్ కమ్మరపల్లి	31.07.2024న ఉ.10.00గం.

దిగువ ఇవ్వబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న భూములలో ప్రయోజనం గల వ్యక్తులందరూ (భూముల యజమానులు మరియు ప్రయోజనం గల ఇతర వ్యక్తులు) సదరు భూమిలో (వారి వాటా, భూమి ఏరియా, దానికి అనుసంధానం చేసిన ఇతర ఆస్తులు ఉదా: కట్టడాలు/చెట్లు మొదలైనవి) మరియు సంబంధిత రికార్డులతో సహా సదరు భూములలో సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ వారి క్లైమ్‌లను దాఖలు చేయాల్సిందిగా ఇందుమూలముగా సూచించబడుచున్నారు. సదరు భూమి యజమానులు లేదా ప్రయోజనం గల వ్యక్తులు వారి పరిహారం మొత్తం జమ చేసేందుకు వారి బ్యాంక్ ఖాతాల వివరాలను తెలియజేయవలెను. సదరు క్లైమ్ లను దిగువ సూచనాత్మక ఫార్మేట్‌లో దాఖలు చేయవలెను.

గ్రామం / పట్టణం పేరు	భూ యజమానులు /ప్రయోజనం గల వ్యక్తి పేరు	ఫీల్డ్ సర్వే నం.	అతని వాటాలో భూమి విస్తీర్ణం	భూమిపై ఉన్న ఏవైనా కట్టడాలు/ చెట్లు/గొట్టపు బావి	పాన్ నంబర్	అతను/ఆమె నిర్వహిస్తున్న ఖాతా ఉన్న బ్యాంక్ మరియు శాఖ పేరు	బ్యాంక్ ఖాతా నెం., బ్యాంక్ శాఖ యొక్క IFSC కోడ్ వివరాలు

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో కి.మీ. 29.1 నుండి కి.మీ. 55 వరకు (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల సెక్షన్) భూమి విస్తరణలో NH 63 పరిధిలోకి వచ్చే కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించే భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

[F. No. NHAI/PIU/MNCL/AJM/2024/3a-02/3D1]

జిల్లా: నిజామాబాద్ అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

ప్రచురణ తేది: 10-04-2024

https://egazette.gov.in/
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showFileDf.cshtml?notification_id=54373&file_id=26860

రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,
మరియు సమర్ధ ప్రాధికారి భూ సేకరణ, (CALA), NHAI, ఆర్మూర్ (ఎన్‌హెచ్-63)

7 హైకోర్టులకు కొత్త సీజేలు

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు

న్యూఢిల్లీ: ఏడు హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. ఢిల్లీ హైకోర్టుకు జస్టిస్ మన్మోహన్‌ను, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుకు జస్టిస్ రాజీవ్ షక్ధర్‌ను, జమ్ముకశ్మీరు-లడక్ హైకోర్టుకు జస్టిస్ సురేశ్ కుమార్ కెయిత్‌ను, మధ్యప్రదేశ్ హైకోర్టుకు జస్టిస్ జీఎస్ సంధవాలి యాను, కేరళ హైకోర్టుకు జస్టిస్ నితిన్ మధుకర్ జామ్‌దార్‌ను, మేఘాలయ హైకోర్టుకు జస్టిస్ తషి రబ్‌స్టన్‌ను, మద్రాస్ హైకోర్టుకు జస్టిస్ కేఆర్ శ్రీరా మ్‌ను ప్రధాన న్యాయమూర్తులుగా నియమించాలని ప్రతిపాదించింది.

బస్సులపై విరిగిపడ్డ కొండచరియలు

ఏడుగురు భారతీయులు సహా 60 మంది గల్లంతు • నేపాల్‌లో దుర్ఘటన

కాఠ్‌మాండూ, జూలై 12: నేపా ల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసు కుంది. కొండచరియలు రెండు బస్సు లపై విరిగిపడటంతో, అవి పక్కనున్న త్రిశూలి నదిలో పడిపోయాయి. ఈ ప్రమాదంలో 60 మంది ప్రయాణి కులు గల్లంతయ్యారు. వీరిలో ఏడు గురు భారతీయులు ఉన్నారు. చిత్వాన్ జిల్లాలోని నారాయణఘాట్-ముగ్లింగ్ రోడ్‌లో ఏంజెల్ బస్ 41 మందితో కాఠ్మాండుకు, గణపతి డీలక్స్ బస్ 24 మందితో గౌర్‌కు వెళ్తుండగా శుక్ర వారం తెల్లవారుజామున 3.30 గంట లకు ఈ ప్రమాదం చోటుచేసుకున్న దని చిట్వాన్ జిల్లా అధికారి ఇంద్రదేవ్ యాదవ్ తెలిపారు.

డ్రగ్స్ కేసులో అమృత్‌పాల్ సింగ్ సోదరుడి అరెస్ట్

చండీగఢ్ : ఖలిస్థాన్ మద్దతుదారు, ఎంపీ అమృత్‌పాల్ సింగ్ సోదరుడు హర్‌ప్రీత్ సింగ్, మరో ఇద్దరు డ్రగ్స్ కేసులో అరెస్టయ్యారు. గ్రామీణ జలంధర్ సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ అంకుర్ గుప్తా జలంధర్‌లో మీడియాతో మాట్లాడుతూ, హర్‌ప్రీత్ సింగ్ ఆయన సహచరుడు లవ్‌ప్రీత్ సింగ్‌ల ను గురువారం అరెస్ట్ చేసినట్లు తెలిపా రు. వీరిద్దరూ మాదక ద్రవ్యాలను సేవిం చేందుకు సిద్ధమవుతుండగా అరెస్ట్ చేశా మన్నారు. వీరి కారు నుంచి 4 గ్రాముల ఐసీఈ (మీథాంఫెటమైన్) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గవర్నర్‌పై సుప్రీంకోర్టుకు మమత ప్రభుత్వం

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లోని మమతాబెనర్జీ సర్కారు ఆ రాష్ట్ర గవర్న ర్‌పై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. శాస నసభ ఆమోదించిన ఎనిమిది బిల్లులకు ఆమోదం తెలుపకుండా గవర్నర్ తొక్కి పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం సర్వో న్నత న్యాయస్థానంలో ఓ పిటిషన్‌ను దాఖలు చేసింది. గవర్నర్ తీరు రాజ్యాం గంలోని అధికరణ 200ను ఉల్లంఘించ డమేనని ఆరోపించింది. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఈ బిల్లులను శాసన సభ ఆమోదించిందని, వాటికి గవర్నర్ ఆమోదం తెలుపకపోవడం వల్ల ప్రజలపై ప్రభావం పడుతున్నదని వివరించింది.

ఓట్ల లెక్కింపులో తేడాల డాటా వెల్లడించాలి

సుప్రీంకోర్టులో పిల్.. కొట్టేసిన కోర్టు

న్యూఢిల్లీ, జూలై 12: ఇటీవల జరి గిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రి యలో మొత్తం పోలైన ఓట్లు, ఓట్ల లెక్కింపులో వ్యత్యాసాలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన డాటాను బహిర్గతం చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. ‘ఎన్నికలు ముగిశాయి. కొత్త ప్రభుత్వం కూడా కొలువుదీ రింది. ఇలాంటి సమయంలో ఈ తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయవద్దు. మేము వీటిని కొట్టివేస్తున్నాం’ అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో లెక్కించిన ఓట్లు, ఓట్ల లెక్కింపులో తేడాలకు సంబంధించిన డాటాను వెల్లడించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ ప్రియా మిశ్రా సుప్రీంలో ఈ పిల్‌ను దాఖలు చేశారు.

నగరాల్లోకి గుంపులుగా 200 మొసళ్లు

మెక్సికో సిటీ: ఉత్తర మెక్సికోలోని టమౌలిపాస్ రాష్ట్ర ప్రజలను మొసళ్లు భయాందోళనలకు గురి చేస్తున్నాయి. బెరైల్ హరికేన్, అల్బెర్టో తుఫాను కార ణంగా కురిసిన భారీ వర్షాల వల్ల మొసళ్లు నగరాల్లోకి చొరబడుతు న్నాయి. ఇవి టెక్సాస్ నుంచి వస్తు న్నట్లు అధికారులు తెలిపారు. వర్షాల వల్ల నీటి శుద్ధి కేంద్రాల్లో నీరు పెరగ డంతో ఇవి వస్తున్నాయన్నారు. జూన్‌లో అల్బెర్టో తుఫాను వచ్చినప్పటి నుంచి దాదాపు 200 మొసళ్లను పట్టు కుని, తిరిగి నీటి మడుగుల్లో వదిలిపె ట్టామని చెప్పారు. టంపికో, సియు డాడ్ మడెరో, అల్టామిరా నగరాల్లో కనీసం 165 మొసళ్లను జనావాస ప్రాంతాలకు దూరంగా వదిలిపెట్టినట్లు తెలిపారు.

టీనేజ్ ప్రెగ్నెన్సీలపై ఐరాస ఆందోళన

- **దక్షిణాసియాలో ఏటా ప్రసవ సమయంలో 6,500 మంది కౌమార బాలికలు మృతి**

కాట్మండు, జూలై 12: ప్రపంచ దేశాల్లో, ముఖ్యంగా దక్షిణాసియాలో బాల్యవివాహాలు నానాటికీ పెరిగిపోతు న్నాయి. దీంతో ఏటా ఒక్క దక్షిణా సియా ప్రాంతంలోనే 22 లక్షల మంది కిపైగా కౌమార బాలికలు చిన్న వయ సులోనే తల్లులుగా మారుతున్నారు. వారిలో దాదాపు 6,500 మంది టీనే జర్లు ప్రసవ సమయంలో మరణిస్తు న్నారు. వారిలో ఎక్కువ మంది తమ ప్రత్యుత్పత్తి ఆరోగ్యం, జీవితాలపై సరైన అవగాహన లేని మైనర్లే ఉంటు న్నట్టు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యం లోని యూనిసెఫ్, డబ్ల్యూహెచ్‌వో, యూఎన్‌ఎఫ్‌పీఏ సంస్థలు సంయు క్తంగా జరిపిన విశ్లేషణలో వెల్లడైంది. ప్రస్తుతం దక్షిణాసియా దేశాల్లో 29 కోట్ల మంది బాల వధువులు ఉన్నా రని, ఈ సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం బాల వధువుల్లో దాదాపు సగానికి సమానమని తేలింది. దక్షిణాసియాలోని మూడు దేశాల్లో పెండ్లికాని కౌమార బాలికల కంటే పాఠశాలకు దూరంగా ఉన్న బాల వధువులు నాలుగు రెట్లు అధి కంగా ఉన్నట్టు వెల్లడైంది.